**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.10.2018.**

**యమ్.జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ 32వ వార్షికోత్సవం సందర్భంగా "వాక్ ఫర్ రోడ్డు సేఫ్టి" పేరుతో 2కె రన్ ప్రారంభించిన పోలీస్ కమీషనర్**

ది.02.10.2018వ తేది విజయవాడ, యమ్.జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ 32వ వార్షికోత్సవం సందర్భంగా బెంజ్ సర్కిల్ నుండి యమ్.జె.నాయుడు హాస్పటల్ వరకు హాస్పటల్ సిబ్బంది మరియు యమ్.కె.గాంధీ స్కూలు విద్యార్ధులతో "వాక్ ఫర్ రోడ్డు సేఫ్టి" పేరుతో 2కె రన్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు హజరైనారు.

ప్రతి ఒక్కరు విధిగా శిరస్త్రానం, సీటు బెల్ట్‌ను ధరించాలని, వాహనాలను నడుపు సమయంలో అధిక వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిపుల్ డ్రైవింగ్, ఓవర్‌టేకింగ్, ముందస్తు భద్రత చర్యలు చేపట్టకపోవడం వలన కలిగే రహదారి ప్రమాదాలు, రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, ముందస్థు భద్రతా చర్యలను ప్రతి ఒక్కరు పాటించాలని పోలీస్ కమీషనర్ గారు తెలియచేసి, 2కె రన్‌ను జండాను ఊపి ప్రారంభించడం జరిగింది.

ఈ 2కె రన్‌లో నగర పోలీస్ కమీషనర్ గారు, యమ్.జె.నాయుడు హాస్పటల్ యాజమాన్య, హాస్పటల్ సిబ్బంది, యమ్.కె.గాంధీ స్కూలు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --